క్లుప్తంగా

క్రీడా పోటీలో న్యూటన్స్ విద్యార్థుల ప్రతిభ



మాచర్ల రూరల్: రాష్ట్ర స్థాయిలో జరిగిన ఇంటర్ పాలిటెక్నికల్ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరచి విద్యార్థిని, విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులను పొందడం అభినందనీయమని న్యూటన్స్ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి అన్నారు. గుంటూరులో జరిగిన ఇంటర్ పాలిటెక్నికల్ క్రీడా పోటీల్లో కళాశాల విద్యార్థులు ఖోఖో, షటిల్, క్రికెట్ తదితర క్రీడల్లో షీల్డ్ అందుకున్న నేపథ్యంలో వారిని ఆదివారం న్యూటన్స్ కళాశాలలో అభినందించి మాట్లాడారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని, క్రీడలు మానసిక, శారీరక ధృడత్వానికి దోహదపడతాయని, ఇలాంటి క్రీడలు స్నేహపూరిత వాతావరణానికి ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. వీరికి తర్ఫీదునిచ్చిన పిఇటి, అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జగదీశ్వర రెడ్డి, పిడి శ్రీనివాసరావు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

పిడుగురాళ్ల: పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లో నూతనంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజా, శంకుస్థాపన కార్యక్రమాన్ని ఆదివారం వైఎస్సార్ సీపీ పట్టణ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరయ్యారు. ఐలాండ్ సెంటర్‌లో రోడ్డు డివైడర్ మధ్యలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు పునాది తీసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాలే మాణిక్యరావు, వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, కౌన్సిలర్లు జగా సురేంద్ర, నేలటూరి బాలస్వామి, కుక్కమూడి సుందరం, పసుపులేటి ఆనంద్, ఎస్సీ నాయకులు పిల్లి ప్రేమానందం, నేలటూరి బాలరాజు, బత్తుల దాసు, పాశం శ్యామ్, పిల్లి చెన్నారావు, దేగల అబ్రహాం, దళిత, ఉద్యోగ సంఘ నాయకులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణ మేర సంఘం నూతన కమిటీ ఎన్నిక

పిడుగురాళ్ల: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం పట్టణ మేర సంఘం (దర్జీ) నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడు వెన్ను వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్‌గా మంతన వెంకటేశ్వర్లు, సెక్రటరీగా దీకొండ వెంకట రామారావు, జాయింట్ సెక్రటరీగా సోమ గంగాధర్, కోశాధికారిగా వెన్ను రామదాసు, మీడియా కోఆర్డినేటర్ అనంతుల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఆదిమూలం రామాంజనేయలును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మేర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు దీకొండ వెంకట స్వామి, నరసింహారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వరునికి ప్రత్యేక పూజలు

అచ్చంపేట: మండలంలోని చామర్రులో పవిత్ర కృష్ణానది ఒడ్డున గల విఘ్నేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ కాశీ విశ్వేశ్వరునికి ఆదివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు చేశారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

రుద్రవరంలో ఫ్యామిలీ పిజీషియన్

రుద్రవరం(ముప్పాళ్ళ): మండలంలోని రుద్రవరం గ్రామంలో ఫ్యామిలీ పిజీషియన్ కార్యక్రమం ఆదివారం జరిగింది. పీహెచ్‌సీ వైద్యులు పీ.రమాదేవి, వి.సూర్యప్రకాశరావులు పాల్గొని 58 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తపరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు. వీరితో పాటుగా అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమైన వారి ఇళ్ల వద్దకు వెళ్లి అవసరమైన వైద్య సేవలు అందించారు. ఎమ్ఎల్‌హెచ్‌పీ రహీమున్నీసా, దివ్యకీర్తి, ఏఎన్ఎమ్ జి.పద్మ, డీఈఓ రవితేజ, రవిచంద్ర, ఎంపీహెచ్ఎస్ ఏ.పీటర్‌దానియేన్, జోస్పిన్‌రాణిలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలి

ముప్పాళ్ళ: రబీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు వాటి వివరాలను ఈ-క్రాప్ కింద నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎమ్.అరుణ ఆదివారం చెప్పారు. జొన్న, మొక్కజొన్న, సజ్జ, రాగి, వరిగలు, వరి, పెసర, మినుము, నువ్వులు, అలసందలు, శనగలు, పొగాకు, ఇంక కూరగాయల పంటలు సాగు చేసిన రైతులు నమోదు చేసుకోవచ్చన్నారు. అందుకు గాను ఆధార్‌కార్డు, పట్టాదారుపాసుపుస్తకం, బ్యాంక్‌ఖాతా వివరాలు, ఫోన్‌నంబర్‌లతో పంటనమోదు అప్లికేషన్‌లో నమోదు చేయాలన్నారు. ఆయా వివరాలతో రైతుభరోసా కేంద్రంలోను సంప్రదించి నమోదు చేసుకోవచ్చన్నారు. అవకాశాన్ని రైతులు తప్పకుండా వినియోగించుకోవాలన్నారు.

పేదల అభ్యున్నతే సీఎం జగన్ ధ్యేయం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: రాష్ట్రంలోని పేదల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన ముందుకు సాగుతుందని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 26వ వార్డులో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ముందుగా రైల్వేస్టేషన్ రోడ్డు నుంచి కళ్లం టౌన్ షిప్ వరకు వార్డు కౌన్సిలర్ అన్నెం పద్మవతి బంగారెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు అందించిన పథకాలు తెలుపుతు, లబ్ధిదారులకు లబ్ధిపొందిన పత్రాలను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాన రహదారి నుంచి కళ్లం టౌన్ షిప్‌లో రూ. 40 లక్షలతో తారురోడ్డు మంజూరు చేశాం త్వరలోనే రోడ్డు వేయిస్తామన్నారు. మంచి నీటి సమస్య, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. స్థానిక మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశించామన్నారు. పిడుగురాళ్ల పట్టణంలోని రూ. 912 కోట్ల రూపాయలతో అభివృద్ధి జరిగింది. అందులో ప్రభుత్వ మెడికల్ కళాశాల, హాస్పటల్ కోసం రూ. 384 కోట్లు, బైపాస్ రోడ్డు అభివృద్ధి కోసం రూ. 82 కోట్లు, నాడు నేడు పథకం ద్వారా పాఠశాల ఆధునీకరణ కోసం రూ. 13 కోట్లు, ఆటోనగర్ కోసం రూ. 3 కోట్లు, పట్టణంలో మంచినీటి కనెక్షన్ల కోసం రూ. 120 కోట్లు, జానపాడు రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి రూ. 52 కోట్లు, 7232 మంది పేదలకు ఇంటి పట్టాలు అందించినందుకు రూ. 242 కోట్లు, సీసీ రోడ్లు, అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్మాణానికి రూ. 16 కోట్లు ఖర్చు చేశామన్నారు.



ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

నియోజకవర్గ పరిధిలో...

గురజాల నియోజకవర్గంలో రూ. 1023 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే బుగ్గవాగు నుంచి 57 గ్రామాలకు వాటర్ గ్రిడ్ ద్వారా రూ. 211 కోట్లతో ప్రారంభించడం జరిగిందని, గ్రామాలకు తాగునీటి కోసం రూ. 37 కోట్లు, సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్ల నిర్మాణానికి రూ. 37 కోట్లు కమ్యూనిటీ హాల్స్, గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ. 66 కోట్లు, దాచేపల్లి మాచర్ల హైవే నిర్మాణానికి రూ. 394 కోట్లు, ఆర్అండ్‌బి రహదారుల నిర్మాణానికి రూ. 52 కోట్లు, గ్రామీణ ప్రాంతాల్లో నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ కోసం రూ. 59 కోట్లు, 16789 మంది పేదలకు ఇళ్ల స్థలాల కోసం ఊ. 167 కోట్లు ప్రభుత్వం మంజూరుచేయడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు అందించి ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందా లేదా అని అడిగి తెలుసుకుంటున్న ప్రభుత్వం దేశంలో ఎదైనా ఉంది అంటే అది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని అన్నారు. అదేవిధంగా స్థానిక సమస్యలను సైతం ప్రజలను అడిగి తెలుసుకుని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, వైస్ చైర్మన్ షేక్ జైలాబ్దిన్, కౌన్సిలర్లు అన్నెం పద్మవతి, బంగారెడ్డి, తులసి, అజ్మీరా శారధ, ఆనంద్, సైదావలి, మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, నాయకులు శ్రీనివాస రెడ్డి, పవన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ..

పిడుగురాళ్ల రూరల్: 144 నెలల్లో చేయనది (12 సంవత్సరాలు) 40 రోజుల్లో చేసి చూపించామని, అది ఒక వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే సాధ్యమని గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని జానపాడు శివారులోని జగ్జీవన్ రామ్ కాలనీల నివసిస్తున్న 400 మంది నివాసితులకు ఆదివారం ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 12 ఏళ్లుగా జగ్జీవన్ రామ్ కాలనీలో వెనుబడిన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు జీవనం సాగిస్తున్నా, గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల పట్టాలు ఇవ్వలేకపోయారని, ఇటీవల కాలంలో కాలనీ సందర్శించగా, కాలనీ వాసులు ఇళ్ల పట్టాల సమస్యను తన దృష్టికి తీసుకురాగా, కేవలం 40 రోజుల్లోనే పట్టాలు మంజూరు చేసి, పంపిణీ చేయడం జరిగిందన్నారు. చీకట్లో ఉన్న మగ్గుతున్న కాలనీకి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ కాంతులు నింపామన్నారు. కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేసినట్లు చెప్పారు. త్వరలో పక్కా గృహాల నిర్మాణాలకు కృషి చేస్తానన్నారు. 2024లో వైఎస్సార్ సీపీ అధికారంలో రాగానే సీసీ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి ట్యాంకులు ఏర్పాటు చేసి , ప్రతి ఇంటికీ మంచినీరు అందిస్తామన్నారు. అనంతరం 400 మందికి స్వయంగా ఇళ్ల పట్టాలు అందించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, తహసీల్దారు చక్రవర్తి, మాజీ జడ్పీటీసీ వీరబద్రుని రామిరెడ్డి , పట్టణ కన్వీనర్ చింతా రామారావు, ఇన్‌చార్జి ఎంపీపీ సాతులూరి బాబు, గురజాల నియోజకవర్గ సీనియర్ నాయకులు ఉన్నం నరసింహారావు, ఉన్నం శ్రీను, పూర్ణ, కొండలు, బుల్లెట్ శ్రీను, మాషాబి, మహిళా నాయకురాలు ప్రశాంతి, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి వైద్యం అందాలి

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: పల్నాడు ప్రాంతంలోని ప్రతి ఒక్కరికి అన్ని రకాల వ్యాధులకు వైద్యం అందాలనే లక్ష్యంతో ప్రతి ఒక్క వైద్యులు నడుం బిగించి పని చేయాలని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని అనిల హాస్పటల్ భవనంలో పవన్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ కార్డియాక్ కేర్ , డయాబెటిక్ సెంటర్‌ను ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ నిత్యం జనాభా పెరుగుతున్న పిడుగురాళ్ల పట్టణంలో గుండె సంబంధిత వైద్యులు అందుబాటులో ఉండడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. తక్కువ ఫీజులతో పేదలకు కూడా మెరుగైన వైద్యం అందించి మరింత పేరు ప్రఖ్యాతలు గడించాలని ఈసందర్భంగా వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో గుండె జబ్బుల చికిత్స నిపుణుల డాక్టర్ జి. రామ్ పవన్‌కుమార్, షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ పి. జ్యోత్స్నలతో పాటు పట్టణ వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

రామాలయం నిర్మాణానికి లక్ష విరాళం

విజయపురిసౌత్: విజయపురిసౌత్‌లోని లంకమోడు మత్స్యకారుల కాలనీలో నూతనంగా నిర్మాణం చేసుకుంటున్న రామాలయానికి మాచర్ల ఎంపీపీ బూడిద శ్రీను ఆదివారం లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీకి అందజేశారు. ఇటీవల కాలనీలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కాలనీ వాసులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని రామాలయం ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ పీఆర్కే చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాన్ని జరిపినట్లు తెలిపారు. కాగా పీఆర్కే ఇచ్చిన హామీ మేరకు ఆలయం పనులు త్వరతగతిన పూర్తి చేసేలా ముందుగా లక్ష రూపాయలు మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు కారే ముసలయ్య ఆధ్వర్యంలో కాలనీవాసులకు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మత్స్యకారుల నాయకులు అప్పలరాజు, బంగారాజు, నూకతల్లి, భూలోకమ్మ, రమణమ్మ, కోటి తల్లి, గంగరాజు, కాసులు, గోవిందు, ప్రసాద్, సతీష్, దుర్గా ప్రసాద్, లక్ష్మమ్మ, సత్యవతి పాల్గొన్నారు.



రామాలయం నిర్మాణానికి లక్ష రూపాయల విరాళాన్ని అందజేస్తున్న ఎంపీపీ బూడిద శ్రీను

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

దాచేపల్లి : ఆత్మీయ పలకరింపులు...అభిమానాల పూలజల్లు...నాటి చిన్నతనంలో చేసిన అల్లరి చేష్టలను జ్ఞాపకం చేసుకుంటూ...ఉల్లాసంగా...ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాచేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1997–98 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం జరిగింది. వివిధ ప్రాంతాల్లో వ్యాపార, ఉద్యోగాల రీత్యా స్థిరపడిన వారంతా ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నడంతో ఉల్లాసంగా పూర్వ విద్యార్థులు మనస్సువిప్పి మాట్లాడుకున్నారు. నాడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై కుర్చోబెట్టి శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు. నాడు విద్యార్థుల మధ్య జరిగిన సంభాషణలను ఉపాధ్యాయులు గుర్తు చేశారు. 26 ఏళ్ల తరువాత ఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థులను కలపడంతో నాటి ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. తాము చదువుకున్న హైస్కూల్ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని పూర్వ విద్యార్థులు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగుల్‌మీరా, శైలజ, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు అంబటి నవకుమార్, షేక్ రెహ్మాన్, షేక్ సైదా, నాగుల్‌మీరా, రామకృష్ణా, ముంధ్ర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని 15వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ షేక్ సుభానీ, నగర పంచాయతీ వైస్ చైర్మన్ కొమెరబత్తిన విజయ్‌కుమార్ ఆదివారం తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరిస్తారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, అధికారులు పాల్గొన్నాలని వారు కోరారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

పిడుగురాళ్ల: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పట్టణానికి చెందిన చింతలపూడి చారిటబుల్ ట్రస్టు, పల్నాడు హాస్పటల్స్ వారి ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఆదివారం చింతలపూడి చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ చింతలపూడి శ్రీనివాసరావు తెలిపారు. ఈ ముగ్గుల పోటీలు మండలంలోని కరాలపాడు గ్రామంలో వైఎస్సార్ బొమ్మ సెంటర్‌లో మధ్యాహ్నం 3 గంటలకు, అలాగే బ్రాహ్మణపల్లి గ్రామంలో రామాలయం సెంటర్ వద్ద మధ్యాహ్నం 3.30 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి మెదటి బహుమతిగా మిక్సీ, రెండో బహుమతిగా శాండ్‌విజ్ మేకర్, మూడో బహుమతి కెటిల్ అందించనున్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆకర్షణీయమైన బహుమతులు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.

నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్

మాచర్ల: సంక్రాంతి పండుగ సందర్భంగా వైఎస్సార్‌సీపీ యూత్ ఆధ్వర్యంలో నియోజక వర్గ క్రికెట్ టోర్నమెంట్‌ను ఈ నెల 9 సోమవారం నుంచి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. ప్రథమ బహుమతిని వేముల దుర్గ రూ. 12016, ద్వితీయ బహుమతిని కంభంపాటి అనిల్‌కుమార్ రూ. 6016, తృతియ బహుమతిని వేముల దుర్గ రూ. 3016, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ టౌన్ ముస్లిం యూత్ రూ. 1116లు అందజేయనున్నట్లు తెలిపారు. టోర్నమెంట్‌కు ప్రత్యేక అతిథులుగా పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిల ఆధ్వర్యంలో ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వేముల దుర్గ, సాయి, ఎం జాన్‌సాహెబ్, చిన్ని తదితరులు కోరారు.

నేడు ముగ్గుల పోటీలు

సత్తెనపల్లి: మహిళలను ప్రోత్సహించేందుకు వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో ఏటా నిర్వహిస్తున్న వైఎస్సార్ సంక్రాంతి గ్రామీణ ముగ్గుల పోటీల్లో భాగంగా మున్సిపాలిటీ స్థాయిలో ముగ్గుల పోటీలను సోమవారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల సుగాలీ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతాయని మున్సిపల్ చైర్ పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి ఆదివారం తెలిపారు. ఇటీవల వార్డు స్థాయిలో గెలుపొందిన మహిళలు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. పోటీలను తిలకించేందుకు రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు హజరౌతారన్నారు. పోటీల్లో పాల్గొనే మహిళలతో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

నేడు మండల స్థాయి ముగ్గుల పోటీలు

రాజుపాలెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల స్థాయి వైఎస్సార్ గ్రామీణ సంక్రాంతి ముగ్గుల పోటీలను సోమవారం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరీ చంద్రమౌళిలు ఆదివారం తెలిపారు. మండలంలోని 18 గ్రామాల్లో ఎంపికైన గ్రామస్థాయి విజేతలు పోటీల్లో పాల్గొనాలని సూచించారు.

ముందు తరాలకు ఆదర్శనీయం శాలివాహన చక్రవర్తి

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి

పిడుగురాళ్ల: రాబోయే తరాలకు శాలివాహనులు అంటే కుండలు చేసుకునే వారు కాదని, వారు కూడా రాజ్యాలను ఎలారని, దానికి నిదర్శనమే శాలివాహన చక్రవర్తి అని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విఫ్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్ ఎదుట ఉన్న శాలివాహన చక్రవర్తి వి గ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యఅతిథులకు మహిళలు బంతిపూల వర్షం కురిపించుకుంటూ ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రాచీన భారత దేశంలోనే శాలివాహనల కోసం అంకురార్పన చేసిన వ్యక్తి శాలివాహన చక్రవర్తి అని, శాలివాహనల్లో కూడా రాజ్యాలను ఎలి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తులు ఎంతో మంది ఉన్నారన్నారు. 1970లో కాసు బ్రహ్మానందరెడ్డి బీసీ వర్గీకరణ తీసుకుని 92 కులాలకు రిజర్వేషన్ కల్పించారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీల్లో కూడా కులగణన జరగాలని ఎంపీ విజయసాయిరెడ్డి చేత పార్లమెంట్‌లో కులగణన జగరాలని ప్రసంగించి ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకుని వెళ్లారన్నారు. దేశంలోనే అతి పెద్ద కులం శాలివాహన కులమని, భారత దేశంలో ఉన్న 773 జిల్లాల్లో శాలివాహన కులం ఉందని తెలియజేశారు. నాగేంద్రస్వామి దైవం వలన శాలివాహన చక్రవర్తిలు ఏర్పడి రాజ్యాలను ఎలారని తెలియజేశారు. బీసీ వర్గాలు దేశంలోనే కొన్ని రాజ్యాలను పరిపాలించారని చరిత్ర ముందు తరాలకు తెలియజేస్తుందన్నారు. పరతి గ్రామంలో శాలివాహన కు లం ఉంటుందని, వారి వలన ఇంకా కుల వృత్తులు బతికి ఉన్నాయన్నారు. ప్లాస్టిక్ కంపెనీలు వచ్చి కుల వృత్తులను కనుమరుగు అయ్యేలా చేస్తున్నాయన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి గతంలో దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి కృషి చేస్తే, దానికి రెండు అడుగులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డివేసి వారి అభివృద్ధిలో భాగస్వాములు అయ్యారన్నారు. అతేకాకుండా బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా, సమాజికంగా ఎదిగారంటే అది ఒక్క సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వలనే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్‌కొమ్ము ముక్కంటి, మార్కెట్ యార్డు చైర్మన్ కొమ్మెర వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటీసీ వీరభద్రునిరామిరెడ్డి, కౌన్సిలర్లు కత్తెరపు వాసుదేవరెడ్డి, మాదాల కిరణ్‌కుమార్, అబ్దుల్లా,ఎంపీడీవో కాశయ్య, శాలివాహన విగ్రహ కమిటీ అధ్యక్షులు మద్దిగుంట్ల కాశయ్య, ట్రెజరర్ పాద్దుటూరి గురు ప్రసాద్, చీరాల వెంకటేశ్వర్లు, శాలివాహన సంఘం టౌన్ అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వర్లు, సెక్రటరీ రాజవరపు రాఘవ, ట్రెజరర్ శ్రీనివాసరావు, ఇల్లూరి వెంకటేశ్వర్లు, పొద్దుటూరి వీరాంజనేయులు, ఇల్లూరి వెంకయ్య పాల్గొన్నారు.



శాలివాహన చక్రవర్తి విగ్రహాన్ని ఆవిష్కరించి అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్

నగర పంచాయతీలో అభివృద్ధి పరుగులు

- రూ 2.50 కోట్లతో సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి
- రూ.3.20 కోట్లతో రైల్వేస్టేషన్ అభివృద్ధికి చర్యలు
- నేడు ప్రారంభోత్సవం, శంకుస్థాపనల్లో పాల్గొననున్న మంత్రి అంబటి, ఎమ్మెల్యే కాసు, ఎమ్మెల్సీ జంగా

దాచేపల్లి : అభివృద్ధిలో నగర పంచాయతీ పరుగులు పెడుతుంది. నగర పంచాయతీ పరిధిలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పరిష్కరిస్తూ అభివృద్దే లక్ష్యంగా నగర పంచాయతీలో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రధానంగా నగర పంచాయతీలోని కొట్లా బజార్‌లో రూ. 2.50 కోట్లతో సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో నగర పంచాయతీ కళకళలాడుతోంది. మరో 3.20 కోట్లతో నడికుడి రైల్వేస్టేషన్ రోడ్డు పనులు కూడా చేపట్టనున్నారు. ఇప్పటికే నగర పంచాయతీలో వెయ్యి ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో జగనన్న కాలనీలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలతో కొత్త కళ వచ్చింది. దాచేపల్లి పట్టణానికే ప్రమాదకరంగా మారిన కాటేరువాగును ఆధునికీకరణ చేయడంతో పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి వేగంగా జరుగుతుండడంపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నెరవేరిన పట్టణ ప్రజల చిరకాల కల....

దాచేపల్లికి కొట్లా బజార్ ప్రధాన రోడ్డు. ఈ రోడ్డు లోనే వివిధ రకాల వ్యాపారాలు, ప్రభుత్వ స్కూల్స్, హాస్పిటల్స్ ఉన్నాయి. ఈ రోడ్డు మీదుగానే 6 గ్రామాలకు రాకపోకలు సాగించాల్సి ఉంది. అయితే గత పాలకులు అధ్వానంగా ఉన్న కొట్లా బజార్‌ను అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి నేరవేర్చలేదు. ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే కొట్లా బజార్‌ను అభివృద్ధి చేస్తామని పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే కాసు హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కొట్లా బజార్ రోడ్డు అభివృద్ధిపై చర్యలు ప్రారంభించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో కొట్లా బజార్‌లో సిమెంట్ రోడ్డు, డ్రైనేజీలు నిర్మించేందుకు రూ. 2.50 కోట్ల నిధులను ఎమ్మెల్యే కాసు మంజూరు చేయించారు. స్థానిక మసీద్ సెంటర్ నుంచి పట్టణంలోని ఎస్సీ కాలనీ చివర వరకు సిమెంట్ రోడ్డు నిర్మించారు. సిమెంట్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీలు నిర్మించారు. ఒకప్పుడు చినుకు పడితే చిత్తడి చిత్తడి మారి రాకపోకలు సాగించేందుకు అధ్వానంగా ఉన్న కొట్లా బజార్ నేడు సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తికావటంతో సాఫీగా రాకపోకలు సాగిస్తున్నారు.



దాచేపల్లి కొట్లా బజార్‌లో రూ.2.50 కోట్లతో నిర్మించిన సిమెంట్ రోడ్డు

నేడు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు..

జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిలు సోమవారం దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలో పర్యటించనున్నట్లు వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ షేక్ సుభానీ, నగర పంచాయతీ చైర్మన్ షేక్ సుభానీ, మాజీ చైర్మన్ మునగా పున్నారావు ఆదివారం చెప్పారు. రూ. 2.50 కోట్లతో కొట్లా బజార్‌లో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభిస్తారని, అనంతరం రూ 3.20 కోట్లతో నడికుడి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని వారు వెల్లడించారు. ప్రభుత్వ అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని వారు కోరారు.

నేడు రామయోగి స్వామి తిరునాళ్ల

నూజెండ్ల: మండల కేంద్రమైన నూజెండ్లలో అవధూత పొట్లపాటి రామయోగి స్వామి తిరునాళ్ల సోమవారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా స్వామివారి దేవాలయాన్ని కొత్త రంగులతో సర్వాంగ సుందరంగాతీర్చి దిద్దారు. ఏడాదిలో మొట్టమొదటిగా వచ్చే తిరునాళ్ల రామయోగి స్వామిదే కావటం విషేషం. గ్రామంలోని నాలుగు దిక్కులలోని పాదులకు అభిషేకాలు చేయడంతో తిరునాళ్ల ప్రారంభమౌతుంది. తిరునాళ్ల సందర్భంగా ప్రధాన రోడ్డులో సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తయ్యాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఐనవోలు ఎస్ఐ అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుకు నిర్వాహకులు పోలీసు వారి అనుమతి తీసుకోవాలని ఎస్ఐ తెలిపారు.



పొట్లపాటి రామయోగి స్వామి మూల విరాట్

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

వినుకొండ(నూజెండ్ల): నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నూజెండ్ల మండలంలోని కంభంపాడు గ్రామంలో వెన్ను కృష్ణ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో మొత్తం 32 జట్లు పాల్గొనడం జరుగుతుందన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.20,116లు, రెండో బహుమతి రూ.14,116లు, మూడో బహుమతి రూ.8,116లు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రూ.3వేలు అందజేయడం జరుగుతుందని వివరించారు.